GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్ : గురువారం- అక్టోబర్, 31-2024 పేజీలు : 3

ఉద్యానవనశాఖలో రూ.కోట్లు స్కామ్

అశ్వారావుపేట ప్రాంతంలో అనుమతి లేని నర్సరీ

-లైసెన్సు లేకుండ నర్సరీ వ్యాపారం

లక్షలాది రూపాయల ప్రభుత్వ అదాయానికి గండి

-ఏజెన్సీభూముల్లోగిరిజనేతరుల భూదందా

టీ మీడియా,అక్టోబర్ 30,ప్రత్యేక ప్రతినిధి :

తెలంగాణ ఉద్యానవనశాఖ లొ భారి స్కామ్ అలీశ్యంగ వెలుగు చూసింది. ఇప్పటి కే పాలి హౌస్ లు,మైక్రో ఇరిగేషన్ కుంభ కోణం లు ఆ శాఖను వెన్నాడుతున్నాయి.టీ మీడియా బృందం పలిసిల న చేసింది.గత ప్రభుత్వ కాలం లొ మొదలు అయ్యి నేటికీ సాగుతోంది.అక్రమార్కు లు అధికారం లొ వారి పంచనచేరి పబ్బం గడుపు కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న నర్సరీలు నిర్వహించడంజరుగుతుంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వద్ద నర్సరీ లొ నివాసం ఉండే కృష్ణ జిల్లా నుండి వచ్చిన కుటుంబం తమ కుమారు డుని విజయవాడ లొ చదిస్తున్న రు.ఆ కుర్రాడి ని రోజు అశ్వారావుపేట పేట నుండి విజయవాడ స్కూల్ తీసుకొని వెళ్లి రావడానికి ప్రత్యేకంగా వాహనం,డైవర్ ఏర్పాటు చేశారు.వీరి ఆస్థులు అన్ని ఏపీ లొఉన్నాయి.గిరిజన యేతరులు అయిన వీరికి నర్సరి మినః మరో ఆస్థి ఇక్కడ లేవు.ఇటువంటి ఏపీ వాసులు అనేకమందిఉన్నారు.ప్రభుత్వం ఇచ్చే నర్సరీ సబ్సిడీ లు అన్ని బినామీపేర్లుతోవిరికేచెందుతున్నయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తరహా లొ అక్రమాలు ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేలాది ఎకరాల్లో మిర్చి నార్లు,పూలు,పళ్ళ మొక్కలు నర్సరీ లు వేలాది ఎకరాల్లో నడుస్తున్నాయి.ఎ ఒక్క దానికి లైసెన్సు లేదు.పన్నులు చెల్లించరు.

అశ్వారావుపేటలొ అక్రమంఇలా...

వందలాది ఎకరాల ఏజెన్సీ భూములలో గిరిజనులకు అందుతున్న పథకాలు, సదుపాయాలను ఉపయోగించుకునిగిరిజనేతరులుసాగిస్తున్నారు. వి ఏజెన్సీలో గిరిజనేతరులు సర్సరీ దందా నిర్వహించడం ఒక నేరమైతే ఈ సర్సరీలలో వాడే విద్యుత్ విషయంలో పలు ఆక్రమాలు చోటు చేసుకుంటు న్నాయి. నర్సరీలకు విద్యుత్ శాఖ నుంచి కేటగిరి చేసి కింద మండలంలో మొత్తం 74 నర్సరీలకు విద్యుత్ మీటర్లను అధికారులు బిగించారు. వీటిలో ఏజెన్సీ ప్రాంతమైన మద్ది కొండ లో 1, అర్యుతాపురం లో నీ, వారం వారి గూడెం లో 20 ప్రైవేటు సర్సరీలు ఉన్నాయి. మండలంలో ఏజెన్సీ ప్రాంతంలో మొత్తం 15 నర్సరీలను 09 శాతం ఏజెన్సీలో గిరిజనేతరులే నిర్వహిస్తున్నారు. అయితే ఇక్కడ విద్యుత్ శాఖ కేటాయించిన మీటర్లు మొత్తం గిరిజనుల పేరు మీద ఉన్నాయి. గిరిజనుల పేర్ల మీద ఉన్న విద్యుత్ మీటర్లను ఏజెన్సీలో గిరిజనేతరులు ప్రైవేటు నర్సరీలను ఏర్పాటు చేసుకొని నర్సరీలకు మీటర్లను వినియోగిస్తున్నారు. నవారి వారి సొంత యాజమాన్యాలను ప్రకటించుకుంటూ వారే హక్కుదారులుగా నర్సరీలను ఏర్పాటు చేసుకున్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం పీసా చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో నీటి వనరులు దుర్వినియోగానికి అవకాశం లేదు. దీనిపై పేసా కమిటీ తీర్మానం చేస్తే నర్సరీలను అశాంతం మూసివేయాల్సి వస్తుంది. ఈ విధంగా మీటర్లను ఏజెన్సీలో దుర్వినియోగం చేయడంపై విద్యుత్ శాఖ అధికారులు కూడా ఆగ్రహ వేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలో అక్రమంగా

ప్రముఖ సీడ్ కంపెనీ విత్తనాలు పేరుతలతో మిర్చి నర్సరీ

మీటర్లను వినియోగిస్తున్న వారిపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అవసరమైతే మీటర్లను తక్షణమే కద్దు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

ఉద్యానవన శాఖ నుండి అనుమతులు..

సాధారణంగా ఏజెన్సీ గాని, వాన్ ఏజెన్సీ కానీ నర్సరీల నిర్వహణ ఉద్యానవన శాఖ పరిధిలోకి వస్తుంది. ఏజెన్సీలో గడిచిన దశాబ్దాల కాలంగా కోట్లాది రూపాయలను అక్రమంగా ఆర్జిస్తున్న నర్సరీల వ్యాపారులు ఉద్యానవన శాఖ నుండి ఎటువంటిలైసెన్సు లు తీసుకోకుండా కోట్ల రూపాయలు వ్యాపారాన్ని దర్జాగా నిర్వహిస్తున్నారు. సాధారణంగా 50 వేల రూపాయలు పెట్టి నిర్వహించే చిన్నపాటి

మిగతా 3లో

తెలంగాణలో మయోనైజ్‌పై నిషేధం..

-ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌కు ఆరోగ్యశాఖ ఆదేశం

టీ మీడియా అక్టోబర్ 30,హైదరాబాద్

:ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న మయోనైజ్‌ను నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీసులో ఫుడ్ సేఫ్టీపై మంత్రి సమీక్షించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లతో నియమించిన టాస్క్‌ఫోర్స్ కమిటీల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. 235 హోటళ్లు, హాస్టళ్లు, స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్, గోడౌన్స్‌లో తనిఖీలు చేశామని, 170 సంస్థలకు నోటీసులు ఇచ్చామని జీహెచ్ఎంసీ టాస్క్‌ఫోర్స్ అధికారులు మంత్రికి వివరించారు. జిల్లాలోనూ విరివిగా తనిఖీలు చేయాలని మంత్రి సూచించారు. ఇందుకోసం రెండు టాస్క్‌ఫోర్స్ కమిటీలను నియమించాలని సూచించారు.హైదరాబాద్‌లోని నందినగర్‌లో మోమోస్ తిని పలువురు అస్వస్థతకు గురయిన ఘటనపై మంత్రి ఆరా తీశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో కలిపి తినే మయోనైజ్‌ను కల్తీ ఎగ్స్‌తో, ఉడకబెట్టని ఎగ్స్‌తో తయారు చేస్తున్నారని, దానివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని మంత్రికి అధికారులు వివరించారు. మయోనైజ్ క్వాలిటీ, అది తిన్న తర్వాత కలిగిన దుష్పరిణామాలపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.కేరళలో ఈ తరహా మయోనైజ్ తయారీని అక్కడి ప్రభుత్వం నిషేధించిందని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మన రాష్ట్రంలో నిషేధం విధించాలని అధికారులు మంత్రిని కోరారు. ఈ అంశంపై పలువురు డాక్టర్లు, ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులతో చర్చించిన మంత్రి, మయోనైజ్‌పై నిషేధం విధించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ కర్ణన్‌కు సూచించారు.రాష్ట్రంలో గత పదేండ్లలో హోటళ్లు, స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్, హాస్టళ్ల సంఖ్య భారీగా పెరిగిందని, ఇందుకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ బలోపేతం కాలేదని, కొత్త పోస్టులు మంజూరు కాలేదని అధికారులు మంత్రికి వివరించారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో ముడిపడి ఉన్న డ్రగ్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. ఫుడ్ సేఫ్టీలో ముందున్న రాష్ట్రాలు, దేశాల్లో అవలంభిస్తున్న పద్ధతులపై అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అవసరమైన కొత్త పోస్టులను మంజూరు చేసి, భర్తీ చేస్తామన్నారు. కొత్తగా మూడు ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తెలిపారు. 5 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. సంవత్సరానికి సుమారు 24 వేల సాంపిల్స్ టెస్ట్ చేసేలా ల్యాబులను బలోపేతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లలో డ్రగ్ అథారిటీ, ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆఫీసులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకునేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్, డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదులు ఎవరికి, ఎక్కడ చేయాలో ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. ఆహారం కల్తీ చేయాలంటే భయపడేలా కల్తీగాళ్లపై చర్యలు ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్

-రైతు నిరసన సభ అర్థం రహితం

-కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, అక్టోబరు 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు. వనపర్తి జిల్లాలను రైతు నిరసన ఎందుకు చేపట్టారు అర్థం లేకుండా పోయింది అని అన్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు ప్రజలు ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగస్తులు అన్ని కులాల సంఘాలు తమ తమ యొక్క వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి అందరు కలిస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు పార్లమెంటులో మొత్తం తలుపులు మూసేసి మనకు తెలంగాణ ఏర్పాటు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇవ్వడంతో తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ చరిత్రను ఎవరు జరుపలేరు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు. 2016లో జీవో నెంబర్ 242 ద్వారా వనపర్తి జిల్లా ఏర్పాటు జరిగింది.ఒక్క కొల్లాపూర్ లో ఉన్న మూడు మండలాలు కలుపుకొని ఒక జిల్లాను ఏర్పాటు జరిగింది. మా కాంగ్రెస్ పార్టీలో ఏదైనా ఉంటే దాన్ని మీరు చెప్పాల్సిన అవసరం మాకు లేదు మేమంతా కుటుంబ సభ్యులం . మా నాయకులు చిన్నారెడ్డి గతంలో తెలంగాణ కోసం అమరా నిరాహార దీక్ష చేసి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కోసం కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను మీరు చెప్పవలసిన అవసరం లేదని మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గురించి చెప్పాలంటే ఈయన ఏదో ప్రపంచానికే మొత్తం నేనే నేర్పించిన విధంగా మాట్లాడుతున్నాడు. రైతుల రుణమాఫీ గురించి మా నాయకుడు ఎమ్మెల్యే మెగా రెడ్డి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అన్ని లెక్కలతో స్పష్టంగా చెప్పారు. వనపర్తి జిల్లాలో ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగింది. ఎంతమంది మిగిలి ఉన్నారు అని చెప్పి. లెక్కలతో సహా మొన్న చూపించడం జరిగింది. కానీ ఏదో అబద్దాన్ని 100 సార్లు చెప్తే అదే నిజమైన అట్లు మొన్న నిన్న జరిగిన మీటింగ్లో ఆయన ఉపాధి మీద ఉద్యోగుల మీద మాట్లాడిండు నువ్వున్నా 10 సంవత్సరాలలో ఎంతమందికి ఉపాధి కల్పించావు. ఎంతమందికి ఉద్యోగాలు కల్పించావంటే, మీ ఇంట్లో ఉన్న వాళ్లకి కల్పించాం తప్ప ఎవరికి కల్పించలేదని ఘాటుగా విమర్శించారు. మున్సిపల్ కి ఆదాయం ఎలా రావాలి వనపర్తి అభివృద్ధి ఏ విధంగా తీర్చిదిద్దాలి. ఎన్నో ధర్నా కార్యక్రమాలు చేపట్టి ఎన్నో నిరసన కార్యక్రమాలు చేస్తేనే తెలంగాణ రాష్ట్ర సిద్ధించింది.ఉత్తమకారుడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత నియంత పాలనతో హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా చౌక్ ను ఎత్తివేశారు. ఉ నిజాయితీగా దర్నలు చేస్తామంటే కూడా గతంలో పర్మిషన్ ఇవ్వకుండా వచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి వెళ్లారు. రైతులకు రుణమాఫీ అన్నరు లక్ష రూపాయలు ఇస్తామని ఇవ్వకుండా పోయిన మీ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఇన్ని అప్పులు చేసినటువంటి వారు ఇప్పుడు పాలమూరు రంగారెడ్డి గురించి మాట్లాడితే సిగ్గనిపిస్తుంది. పాలమూరు రంగారెడ్డికి ఎన్ని నిధులు కేటాయించారు. మాటలు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదు పదవి పోయింది సంపాదన పోయింది, దోపిడి పోయింది అనే బెంగతో ఈ ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు.రోడ్ వైండింగ్ మొత్తం పూర్తయింది అంటున్నరు. వనపర్తి రోడ్డు వైండింగ్ ఏదైతే జరిగిందో ఆ రోడ్డు కావలసిన సొమ్ము 25 కోట్ల రూపాయలు మా ఎమ్మెల్యే తర్వాత ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీలో ఉన్న డబ్బు 9 కోట్ల రూపాయలు కలిపి 34 కోట్ల వనపర్తి రోడ్ల వైండింగ్ కొరకు ఖర్చు చేశారు అని ఎదవ చేశారు.మాట్లాడే ముందు ఆలోచన చేసి మాట్లాడాలి, మాట్లాడే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించి మాట్లాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ లక్ష్మి రవి యాదవ్, జయసుధ మధుగౌడ్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, సత్యమ్మ శరవంద, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎండి లతీఫ్, కార్ అండ్ మెకానికల్ జిల్లా అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, గొర్ల అనిల్, ఎండి మన్సూర్, ఎంజి అజిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులను ఖాళీ చేయించండి

-అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

టీ మీడియా అక్టోబర్ 30,హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా ఎల్. బి. నగర్ నియోజకవర్గం పరిధిలోని నందనవనంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను అక్రమంగా ఆక్రమించుకున్నవారిని తక్షణం ఖాళీ చేయించి అర్హులైన వారికి అందించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మంకాల్, నందనవనంలో ఉన్న ఇండ్ల సమస్య, కేటాయింపుపై అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ డి. దివ్య, ప్రస్తుత రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్లుగా పనిచేసిన డాక్టర్ ఎస్. హరీష్, కె. శశాంక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ ఇండ్లను ఆక్రమించుకున్నవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఎలాంటి రాజకీయ వత్తిడులకు తలొంగ వద్దని అధికారులకు సూచించారు.నందనవనంలో జె ఎన్ యూ ఆర్ ఎం పథకం కింద ప్రభుత్వం నిర్మించిన ఇండ్ల కోసం 2019లో దరఖాస్తు చేసుకొని, లబ్దిదారుని వాటా చెల్లించిన వారి ఇండ్లను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకోవడం పట్ల మంత్రిగారు తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం చేయాలని , అక్రమంగా ఆక్రమించుకున్న వారినుంచి ఇండ్లు స్వాధీనం చేసుకొని వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు అధికారులను ఆదేశించారు.అలాగే మంకాల్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో ఉన్న న్యాయపరమైన సమస్యలను తక్షణం పరిష్కరించి, అర్హులైన వారికి కేటాయించాలని అధికారులకు సూచించారు. ఈ రెండు అంశాలపై పూర్తిస్థాయి నివేదికను తనకు అందించాలని, వీలైనంత త్వరితగతిన ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

మహిళలకు చంద్రన్న దీపావళి కానుక

- ఉచిత గ్యాస్ సిలిండర్ల బొనాంజ

- పెట్రోలియం సంస్థలకు ?894 కోట్లు అందజేత

టీ మీడియా, అక్టోబర్ 30, అమరావతి

:సూపర్ సిక్స్ హామీల్లో కీలక ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 పథకానికి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు సీఎం ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. కాగా, నవంబర్? 1వ తేదీన శ్రీకాకుళంలో ఉచిత గ్యాస్? సిలెండర్లను సీఎం చంద్రబాబు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ఏటా 2,684 కోట్ల భారం..

ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే ?2,684 కోట్ల ఖర్చుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం

మిగతా 3లో

లడాయి లడఖ్‌లో సాధారణ పరిస్థితులు..

-స్వీట్లు తినిపించుకున్న చైనా-భారత సైన్యం

టీ మీడియా అక్టోబర్ 30,ఢిల్లీ:

సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకునే దిశలో భారత్-చైనా ముందడుగు వేశాయి. %హూజ% దగ్గర గస్తీపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలోనే తూర్పు లడఖ్‌లో ఇప్పుడు బలగాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. దీపావళి సందర్భంగా గురువారం(అక్టోబర్ 30) ఇరు సేనల నుంచి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఆర్మీ నుండి అందిన సమాచారం ప్రకారం, భారత్ %-% చైనా మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం తర్వాత ఇది ప్రారంభమైంది.తూర్పు లడఖ్‌లోని డెమ్‌చోక్, డెప్సాంగ్ మైదానాలలో చైనా %-% భారత్ మధ్య రెండు సంఘర్షణ పాయింట్ల వద్ద దళాలను ఉపసంహరించుకునే ప్రక్రియ పూర్తయింది. త్వరలో ఈ పాయింట్ల వద్ద సైన్యం పెట్రోలింగ్ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలోనే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఇరుపక్షాల మధ్య మిఠాయిలు పంచుకోనున్నట్లు సైన్యం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.సైన్యం ఉపసంహరణ తర్వాత ఇప్పుడు వెరిఫికేషన్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నాయని ఆర్మీ వర్గాలు చెబుతున్నాయి. రెండు సైన్యాల గ్రౌండ్ కమాండర్ల మధ్య పెట్రోలింగ్ విధివిధానాలు ఇంకా నిర్ణయించలేదు. చర్చల ప్రక్రియ పూర్తయిన తర్వాత, స్థానిక కమాండర్ స్థాయిలో చర్చలు ప్రారంభమవుతాయి. ఈ ప్రక్రియ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని ఆర్మీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రెండు దేశాల మధ్య ఒప్పందానికి సంబంధించిన రూపురేఖలు సిద్ధమవుతున్నాయి. మొదట దౌత్య స్థాయిలో ఇరుపక్షాలు సంతకం చేశాయి. తరువాత చైనా %-% భారత్ సైనిక అధికారుల మధ్య సైనిక స్థాయి చర్చలు ప్రారంభమయ్యాయి. గత వారం కార్ప్స్ కమాండర్ స్థాయిలో చర్చలుజరిగాయి. ఈ సందర్భంగా రెండు దేశాల ఒప్పందం ప్రత్యేకతలు ఖరారు చేశారు.ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత ఉపసంహరణ ప్రక్రియను ఇరువర్గాలు ప్రారంభించాయి. భారత సైనికులు తమ పరికరాలను తిరిగి తీసుకురావడం ప్రారంభించారు. తూర్పు లడఖ్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ పై ఒప్పందం తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమైంది. పెట్రోలింగ్, బలగాల ఉపసంహరణపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు

జరిగాయి. గత నాలుగేళ్లుగా ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. ఈ ఒప్పందం తర్వాత, ప్రతిష్టంభనను ముగించడంలో పెద్ద విజయం సాధించాయి.2020 జూన్‌లో గాల్వన్ వ్యాలీలో చైనా %-% భారతదేశ సైనికుల మధ్య ఘర్షణ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణ తర్వాత భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. గాల్వన్‌లో ఇరుపక్షాల మధ్య జరిగిన సైనిక ఘర్షణలు ఇటీవలి కాలంలో అత్యంత తీవ్రమైనవి. ఆర్మీ అధికారి ప్రకారం, రెండు దేశాల సైన్యాల మధ్య ప్రాంతాల పరిస్థితి, పెట్రోలింగ్ ఏప్రిల్ 2025 లోపు సాధారణ పరిస్థితికి తిరిగి వస్తుందని భావిస్తున్నారు.

ఎమ్మెల్యేకు ఫోన్ బెదిరింపులు

-రూ. 20 లక్షలు ఇవ్వాలనిడిమాండ్

టీ మీడియా అక్టోబర్ 30,కరీంనగర్:

జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను బెదిరించిన కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది. హెచ్చరించిన వ్యక్తిని గుర్తించడంలో సక్సెస్ అయ్యారు. నిందితుని నెంబర్ ఆధారంగా సాంకేతికతను అందిపుచ్చుకున్న కరీంనగర్ పోలీసులు అతని పూర్తి వివరాలను సేకరించారు. గత సెప్టంబర్ 28న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు o447886696497 నంబర్ నుండి వాట్సాప్ కాల్ వచ్చింది. రూ. 20 లక్షలు ఇవ్వాలని లేనట్టయితే మీ పిల్లలను అనాథలను చేస్తామని చెప్పి అగంతకుడు బెదిరించాడు. దీంతో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే.దీంతో భారతీయ న్యాయ సంహిత అనుసరించి పలు సెక్షన్ల కింద నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు పోలీసులు. నిందితుడు రంగారెడ్డి జిల్లా బోడుప్పల్ లోని భవాని నగర్ కు చెందిన యాస అఖిలేష్ రెడ్డి(33)గా గుర్తించారు పోలీసులు. ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్న అఖిలేష్ రెడ్డి నెంబర్‌గా తేల్చారు. నిందితుడు లండన్ నుండే మేడిపల్లి సత్యంకు వాట్సాప్ కాల్ చేసినట్టుగా గమనించిన పోలీసులు అతనికి లుక్ ఔట్ సర్క్యూలర్ జారీ చేశారు. వాట్సప్ కాంటాక్ట్ నంబర్ ఆధారంగా పోలీసులు సైబర్ టెక్నాలజీ ద్వారా నిందితుని గురించి ఆరా తీయడం మొదలు పెట్టారు.అయితే వాట్సాప్ కాల్ చేసిన నంబర్ o44 కోడ్ ఉన్న దేశాన్ని వచ్చిందని గమనించి ఆ వివరాలను సేకరించారు. లండన్ కోడ్ గా గుర్తించిన పోలీసులు కాంటాక్ట్ నంబర్ ద్వారా జరిపిన ఆర్థిక లావాదేవీలను కూడా ట్రేస్ చేశారు. బ్యాంకు ఖాతా నంబర్లను కూడా సేకరించిన పోలీసు అధికారులు అకౌంట్ ద్వారా పాస్‌పోర్టు నంబర్ సేకరించారు. పాస్ పోర్టులో ఉన్న వివరాల ద్వారా నిందితుని ఆచూకీ లభ్యం అయింది. దీంతో ప్రత్యేకంగా ఓ పోలీసు బృందాన్ని బోడుప్పల్ కు పంపించగా అఖిలేష్ రెడ్డి లండన్ లో ఉంటున్నట్టుగా పోలీసులు తెలుసుకున్నారు. అతను ఇండియాలోకి అడుగుపెట్టగానే అరెస్ట్ చేసేందుకు లుక్ ఔట్ సర్క్యూలర్ జారీ చేశారు. నిందితుడిని గుర్తించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకుని సక్సెస్ అయ్యామని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

మై భారత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

టీ మీడియా, అక్టోబర్ 30, వనపర్తి బ్యూరో

:మై భారత్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో స్వచ్ఛ భారత్, ట్రాఫిక్ కంట్రోల్, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు సహాయం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ప్రతి ఒక్కరూ మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సభ్యులు ప్యాన్సాని అర్వింద్, శరత్, మహేష్, కార్తీక్, సర్వేశ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.30.23 లక్షలు..

-ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి..

టీ మీడియా, అక్టోబర్ 30, మహానంది:



మహానంది దేవస్థానంలో కానుకల హుండీ లెక్కింపు ద్వారా రూ.30,23,514 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఈవో మాట్లాడుతూ.. ప్రధాన ఆలయాల్లో భక్తులు 50 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపు నిర్వహించగా మహానంది దేవస్థానానికి రూ.30,23,514 లక్షలు వచ్చిందన్నారు.ఆలయాల ద్వారా రూ.29,28,740 వేలు అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.78,712 వేలు గోసంరక్షణ ద్వారా రూ.16,062 వేలు,వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సి.సురేఖ, మహానంది దేవస్థానం ఏఈఓ మధు,టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, భ్రమరాంబిక, తిరుమల బాలాజీ, బాలాజీ సేవా సమితి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సెక్యూరిటీ మార్పు

-ప్రభుత్వం కీలక నిర్ణయం

టీ మీడియా, అక్టోబర్ 30, హైదరాబాద్ బ్యూరో

:తెలంగాణ సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించే సెక్యూరిటీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీ ఎస్పీఎఫ్‌కు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఏక పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీని ఇప్పటికే మార్చేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత కల్పిస్తున్నది. ఇప్పుడు సచివాలయం బందోబస్తు విషయంలోనూ ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు బాధ్యతలను బదిలీ చేసింది.కాగా, గతంలో ఎస్‌పీఎఫ్ పర్యవేక్షణలోనే సచివాలయ బందోబస్తు కొనసాగింది. కానీ కొత్త సచివాలయం నిర్మాణం తర్వాత స్పెషల్ పోలీసులకు బాధ్యత అప్పగించారు. ఇప్పుడు బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన నేపథ్యంలో తిరిగి ఎస్‌పీఎఫ్‌కు సెక్యూరిటీ బందోబస్తు బాధ్యతను అప్పగించారు.

ఏపీ సీఎం చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈవో భేటీ

టీ మీడియా, అక్టోబర్ 30, అమరావతి :

నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం ఏపీ సీఎం చంద్రబాబుతో బుధవారం భేటీ అయ్యారు. ఏపీ సచివాలయంలో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. విజన్ డాక్యుమెంట్-2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నవ్యాంధ్రను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా, ఏడాదికి 15 శాత వృద్ధిరేటు సాధన ధ్యేయంగా ప్రణాళికను రూపొందించామని సీఈవోకు వివరించారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా , నియోజకవర్గం వారిగా లక్ష్యాలను తయారు చేసుకున్నామని వెల్లడించారు. వ్యవసాయం, ఆక్వా కల్చర్ రంగాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందించామని నీతి ఆయోగ్‌కు వివరించారు.రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ఈజీ ఆఫ్ లివింగ్, మౌలిక సదుపాయాలు, జనాభా నిర్వాహణ, డేటా సెంటర్లు, ఏఐతో వృద్ధిరేటును పెంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సలహాదారు, డైరెక్టర్లు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావులు కేశవ్, రాష్ట్రా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కరువు మండలాలను ప్రకటించిన ప్రభుత్వం

- 5 జిల్లాల్లో దుర్భర పరిస్థితులు!

టీ మీడియా, అక్టోబర్ 30, అమరావతి :

ఖరీఫ్ సీజన్ 2024కి సంబంధించి ఏపీ ప్రభుత్వం కరువు మండలాల జాబితాను ప్రకటించింది. ఐదు జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా 54 మండలాలు కరువు ప్రభావితానికి గురయ్యాయని తెలిపింది. ఈ మేరకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేసింది.కర్నూలు, అనంతపురం శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఉన్న ఈ 54 మండలాల్లో వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదు కావడంతో ఈ దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఏపీ ప్రభుత్వం ఆ జీవోలో తెలిపింది. వీటిలోని 27 మండలాల్లో తీవ్రమైన దుర్భిక్షం ఉంటే.. మరో 27 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. కలెక్టర్లు ఆయా జిల్లా గెజిట్‌లలో కరువు మండలాలను నోటిఫై చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

తీవ్ర కరువు మండలాలివే..

అనంతపురం జిల్లాలోని నార్పల.. అనంతపురం శ్రీసత్యసాయి జిల్లాలోని తాడిమర్రి, ముదిగుబ్బ, తలుపుల.. అన్నమయ్య జిల్లాలోని గాలివీడు, చిన్నమండెం, సంబెపల్లె, టి.సుండుపల్లె, రాయచోటి, లక్కిరెడ్డి పల్లె, రామాపురం, వీరబల్లె, తంబళ్లపల్లె, గుర్రంకొండ, కలపడ, పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, కురుబలకోట, పెద్దతిప్ప సముద్రం, బి.కొత్తకోట, మదనపల్లె, నిమ్మనపల్లె.. చిత్తూరు జిల్లాలోని పెనుమూరు, యాదమర్రి, గుడిపాల మండలాలను తీవ్ర కరువు మండలాలుగా నోటిఫై చేశారు.కర్నూలు జిల్లాలోని కౌతాలం, పెద్దకడుబూరు.. అనంతపురం జిల్లాలోని విడపనకల్, యాడికి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడు.. శ్రీసత్యసాయి జిల్లాలోని కనగానిపల్లి, ధర్మవరం, నంబుల పులకుంట, గాండ్లపెంట, బుక్కపట్నం, రామగిరి, పరిగి.. చిత్తూరు జిల్లాలోని శ్రీరంగరాజపురం, చిత్తూరు, శాంతిపురం, రొంపిచర్ల, పూతలపట్టు, సోమల, పుంగనూరు, పలమనేరు, బైరెడ్డిపల్లె, వెంకటగిరికోట, గుడుపల్లె, కుప్పం, రామకుప్పం మండలాలను కరువు మండలాలుగా గుర్తించారు.

ఆరోగ్య పరిశోధన విభాగం

-ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

టీ మీడియా, అక్టోబర్ 30, దేవరకద్ర

:దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలం జానంపేట గ్రామంలో మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధన విభాగం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సమస్యలు ఏర్పాటైన సంస్థ ఉపయోగించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ భాను, డాక్టర్ అర్లప్ప, ఎక్సక్యూటివ్ ఇంజనీర్ తార సింగ్, మహబూబ్నగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,మూసాపేట మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్, నరసింహ, కొండారెడ్డి, బుచ్చిరెడ్డి, నరేష్, సుధాకర్,నాగరాజు, ప్రవీణ్ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లికి అండగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.

టీ మీడియా అక్టోబర్ 30,హైదరాబాద్

:మరోసారి గొప్ప మనసు చాటుకున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. చదువుల తల్లికి అండగా ఉంటాని భరోసా ఇచ్చారు. ఎంబీబీఎస్ సీటొచ్చినా.. కూలీ పనులకు వెళ్తున్న విద్యార్థిని గురించి తెలుసుకుని చలించిపోయారు. వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చదువుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, సలాబత్ పూర్ గ్రామానికి చెందిన కాట్రోజు సుమలత మెడిసిన్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించింది. కుటుంబ పరిస్థితులు తెలిసి చదివే స్తోమత లేక కూలీ పనికి వెళ్తోంది. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి చలించిపోయారు. వెంటనే వారిని పిలిపించుకుని మాట్లాడారు. ప్రతిభావంతురాలైన సుమలత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుగా మారకూడదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తాను సుమలతకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇవ్వడమే కాదు, సుమలత, తండ్రి శివరాంకు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఈ సంవత్సరం చదువులకు కావల్సిన ఆర్థిక సహాయం అందించారు. పుస్తకాలు, బట్టలు ఇతర ఖర్చులకూ ఆర్థిక సహాయం చేశారు. మంచిగా చదువుకొని డాక్టర్ గా పేద ప్రజలకు సేవ చేయాలని ఆశీర్వదించారు.. ఏ ఇబ్బంది ఉన్నా నేనున్నాని భరోసా కల్పించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందనతో సుమలత, తండ్రి శివరాం భావోద్వేగానికి గురయ్యారు.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంతో అప్యాయంగా మాట్లాడారని, మేమేవరమో తెలియకపోయినా మా కష్టం తెలుసుకొన్నారు. మమ్మల్ని ఇంటికి పలిచి స్వీట్లు అందించి మర్యాద చేశారు. తన చదువులకు అండగా ఉంటానని చెప్పారని సుమలత భావోద్వేగానికి లోనయ్యారు. ఇక, మెడికల్ కాలేజీ యాజమాన్యంతో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి.. సుమలతకు కావల్సిన పుస్తకాలు, బట్టలకు అప్పటికప్పుడే ఆర్థిక సహాయం చేశారు. చేయడమే కాదు.. ఐదేండ్లు ఆమె చదువుల బాధ్యత తీసుకుంటానని కోమటిరెడ్డి వెంకటర్ రెడ్డి తెలిపారు. మంత్రి సాయంపై సుమలతతోపాటు ఆమె కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తనలాంటి ఎందరో పేద విద్యార్థుల

చదువులకు అండగా నిలబడుతున్న మంత్రి కోమటిరెడ్డికి సుమలత కృతజ్ఞతలు తెలిపారు.

మూడు రోజులు వర్షాలు

టీ మీడియా అక్టోబర్ 30,హైదరాబాద్ :

తెలంగాణలో రాగల మూడు రో జులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. అక్టోబర్ 30న ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువ నగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జగిరి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు..

టీ మీడియా, అక్టోబర్ 30,హైదరాబాద్:



చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పర్వదినాన్ని జరుపుకోబోతున్న తెలుగు ప్రజలందరికీ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ ఇది అని ప్రస్తావించారు. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారదోలినట్టుగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకం అమలుతో ఈ దీపావళిని మరింత కాంతివంతం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు.

నాలుగు రోజులు పత్తి కొనుగోళ్లు బంద్

టీ మీడియా, అక్టోబర్ 30, ఆదిలాబాద్

:దీపావళి పండగను పురస్కరించుకుని ఆదిలాబాద్ లో నాలుగు రోజుల పాటు పత్తి కొనుగోళ్లు జరగవని వ్యవసాయ మార్కెట్ కమిటీ బుధవారం ప్రకటనలో పేర్కొంది. అక్టోబర్ 31 తేదీ నుండి నవంబర్ 3వ తేదీ వరకు 4 రోజుల పాటు ఆదిలాబాదు మార్కెట్ యార్డులో సీసీఐ ప్రైవేటు వారిచే పత్తి కొనుగోళ్ళు జరుపబడవని తెలిపింది. తిరిగి నవంబర్ 4వ తేదీ నుండి కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. కావున ఈ విషయాన్ని రైతు సోదరులు గమనించాలని సూచించారు.

మందుబాబులకు వైన్ షాపుల పండగ ఆఫర్లు

టీ మీడియా, అక్టోబర్ 30,అమరావతి :

పండగ సీజన్లలో ప్రజలకు ఎన్నో ఆఫర్లు వస్తుంటాయి. అయితే మందుబాబులకు ఆఫర్లు ఇస్తే %%% అవునండీ %%% మందుబాబులకు మద్యం షాపుల యజమానులు దీపావళి బొనాంజ ఆఫర్లు ఇస్తున్నారు. ఈ దీపావళి మందుబాబులకు బంపర్ బనాంజాలనే చెప్పాలి..! " ఒక మద్యం బాటిల్ కొంటే %%% ఒక గుడ్డు, గ్లాసు, వాటర్ ప్యాకెట్ ఉచితం " అంటూ %%% అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఓ వైన్ షాపు బంపర్ ఆఫర్ ప్రకటిస్తూ పెద్ద బ్యానర్ పెట్టింది. అరరే %%% పండగ బంపర్ ఆఫర్లు అని మార్కెట్ ల వద్ద చూశాం.. కానీ ఇదేందబ్బా %%% వైన్ షాపుల వద్ద ఆఫర్లు ..! అంటూ ప్రజలు నోరెళ్లబెడుతున్నారు. మరి ప్రైవేటు చేతుల్లోకి మద్యం దుకాణాలస్తే ఇలానే ఉంటదికదా ..! వారి వ్యాపారాల లాభాల కోసం వాళ్లు కూడా బంపర్ ఆఫర్లు ఇస్తున్నారు%%%! ఏపీలో కూటమి సర్కార్.. ప్రభుత్వ మద్యం షాపులకు గుడ్ బై చెప్పేసింది.. కొత్త లిక్కర్ పాలసీ తీసుకొచ్చింది.. ఇంకేముంది%%% మాకు దీపావళి పండగొచ్చిందోచ్ %%% అంటూ పండగకు ముందే మందుబాబులు సంబరాలు చేసేసుకుంటున్నారు.

కలెక్టర్ ని కలిసిన కేశం నాగరాజు గౌడ్

టీ మీడియా, ఆత్మకూరు 30, ఆత్మకూర్:

ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగినటువంటి అవకతవకలపై సమగ్ర నివేదిక తీసుకొని 10% ల్యాండ్ సంబంధించి మరియు సికం ల్యాండ్ కు సంబంధించి దేవుడు భూములకు సంబంధించి సివిల్ సప్లై భూములకు సంబంధించి చెరువుకు సంబంధించిన వాటి విషయాలపై కలెక్టర్ గారితో చర్చించడం జరిగింది.గతంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల జరిగినటువంటి అవినీతిని వారి ముందు ఉంచడం జరిగింది. తక్షణమే కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆత్మకూరు మున్సిపాలిటీలో ఆఫీసర్స్ ని పంపించి ప్రభుత్వ భూములను ఆస్తులను కాపాడమని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఅయూబ్ ఖాన్, చికెన్ వెంకటన్న,మణి వర్ధన్ రెడ్డి,కాజా పాషా ఆత్మకూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగా వంశీ యూత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్, పరమేష్, రాజు,రమేష్ యాదవ్ ఆంజనేయుల, కురుషీద్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

-పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

టీ మీడియా, అక్టోబర్ 30 ,నల్లగొండ

:దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన నేరేడుగోమ్ము మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మిచెక్కులను లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ 100116 చొప్పున మంజూరైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఆయన మాట్లాడుతూ: రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం రాజకీయాలతోనే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ మాజి సర్పంచ్ పాప నాయక్ పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు మాజి జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ మాజి ఎంపీపీ గోవింద్ పార్టీ సీనియర్ నాయకులు శీరాందాస్ కృష్ణయ్య మన్మంతు వెంకటేష్ గౌడ్ మాజి సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి రంగయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్ కిన్నెర హరికృష్ణ బాబు రామ్ నాయక్ సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

టీ మీడియా అక్టోబర్ 30,హైదరాబాద్:

ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి సందర్భంగా శుభవార్త అందించింది. ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్‌ను (డీఏ) 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2022 జులై 1వ తేదీ నుంచి వర్తిస్తుందని వెల్లడించింది. నవంబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై 1 నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులకు డీఏ బకాయిలను 17 సమాన వాయిదాల్లో చెల్లించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు పది శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. మిగిలిన 90 శాతాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లిస్తారు. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

బీఆర్ఎస్ పార్టీ సంబరాలు

టీ మీడియా ,అక్టోబర్ 30 మక్తల్:

కరెంట్ చార్జీలు పెంచి రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపాలనే ప్రయత్నాన్ని ఆపినందుకు గాను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకుమక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ జె.చిన్న హన్మంతు,మాజీ మార్కెట్ చైర్మన్ పి.నరసింహ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు రాజులా ఆశిరెడ్డి,మగనూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి,గార్ల ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు స్వీట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సర్లు ఏ. మొగులప్ప, జగ్గాలి రాములు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మారుతి గౌడ్,జుట్ల.శంకర్, మన్నన్, నర్సిములు నాయుడు. ఈశ్వర్ యాదవ్, చందాపూర్ అశోక్ గౌడ్, శివారెడ్డి, జుట్ల.సాగర్ .సాదిక్,ఉప్పరి సూరి, బండారి బాలు, బండారి రవి కుమార్,మరియు తదితరులు పాల్గొన్నారు



జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ సస్పెండ్

టీ మీడియా, అక్టోబర్ 30, వనపర్తి బ్యూరో ::

వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ను సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. దీంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే%%%. వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రభు వినయ్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్, ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని, సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేదీ మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవడంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్.రాచాల యుగంధర్ గౌడ్ వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటర్ కు ఫిర్యాదు చేశారు.దీంతో ప్రభు వినయ్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతన్ని బుధవారం సస్పెండ్ చేశారు. తన ఫిర్యాదుపై స్పందించి ప్రభు వినయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా రాచాల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుండి వేతనం, ఇంటి అద్దె, ఇతర ఖర్చులు(డీఏ), వాహనం పొందుతున్న అధికారులు ప్రజలను ఇబ్బందులు పెట్టడం, ఫిర్యాదులపై స్పందన లేకపోవడం, న్యాయ వ్యవస్థలకు తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఫిర్యాదు చేస్తామని రాచాల చెప్పారు.

టీఎంఎస్ అధ్యక్షుడు కారుపై దాడి

టి మీడియా ,అక్టోబర్ 30 ,నల్లగొండ

:తెలంగాణ మాదిగ సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కత్తుల రవన్న మాదిగ కారుపై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. నిడమనూరు మండలంలోని రవన్న స్వగ్రామం తుమ్మడంలో జరిగిన ఘటనపై నిడమనూరు పోలీసులకు రవన్న ఫిర్యాదు చేశారు. టీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల రవన్న మాట్లాడుతూ: తన ఎదుగుదలను ఓర్వలేని వారే కారుపై దాడికి పాల్పడ్డారని రవన్న ఆరోపించారు. తన కారు పై దాడి చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శ్రీ కురుమూర్తి స్వామి ప్రాంగణం

కలెక్టర్ సమీక్ష సమావేశం

టీ మీడియా అక్టోబర్ 30,చింతకుంట :

శ్రీశ్రీశ్రీ గురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వివిధ శాఖల వారు అందరూ హాజరై, ముఖ్యంగా మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు, మరుగుదొడ్లు మరమ్మతులు త్వరగా అయిపోవాలని, గుట్టపైన మరుగుదొడ్లు కూడా పరిశీలించారు. ఆలయ ఈవో, పాలకమండలి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి వివరంగా కలెక్టర్ కి వివరించారు. మరియు కరెంటు విషయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఏడి సంతోష్ గారిని ఆదేశించారు. కోనేరు వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

మహా సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

టి మీడియా, అక్టోబర్ 30 ,నల్లగొండ:

నవంబర్ 3న హైదరాబాద్ లో జరిగే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రం ను యన్జి కాలేజీ మైదానంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మేకల మధు అవిష్కరించారు ఈ సందర్భంగా మేకల మధు మాట్లాడుతూ: ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీకి తెలంగాణ రాష్ట్రం లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరి తరుపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని అన్నారు. ఈ కార్యకర్తల మహా సమ్మేళనంలో ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారధన్ మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీ యొక్క తదుపరి కార్యాచరణను నవంబర్ 3న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మేకల మధు కరుణాకర్ సాయి శంకర్ వినయ్ సుకుమార్ పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆర్థిక సహాయం

టీ మీడియా, అక్టోబర్ 30, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన శ్యామ్ శైలజ దంపతుల రెండవ కుమారుడైన దుర్గా వరుణ్ మూడు సంవత్సరాల బాలుడు వేడివేడిగా ఉన్న సాంబార్ గంజులో పడగా ఒళ్లంతా తీవ్రగాయాలు కావడంతో మంచిర్యాల ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు,ఆర్కెపి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నూనె శ్రీనివాస్ సంఘ సభ్యులందరినీ సమావేశపరిచి చిన్నపిల్లవాడికి సహాయం చేద్దామని తెలపడంతో అందరు కలిసి మానవతా దృక్పథంతో బుధవారం కుటుంబానికి 33 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రవీంద్రబాబు, వేణుగోపాల్,గుడి మొగిలి, ఉప్పలయ్య సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

ఎస్‌బిఐటిలో ఘనంగా డిప్లామా ఫ్రెషర్స్ డే

టీ మీడియా, అక్టోబర్ 30,ఖమ్మం

:స్థానిక యస్.బి.ఐ.టి. డిప్లొమా కళాశాలలోఫ్రెషర్స్ డే ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ పేదరికము, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ విద్యకు ఆటంకం కలుగకుండా కష్టపడి చదవాలని సూచించారు. ఇంటర్ నుండి కాకుండా డిప్లోమ నుండి ఇంజనీరింగ్ కు వస్తే అధిక నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చని చెప్పారు. ప్రణాళిక బద్ధమైన , నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరియైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కృష్ణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యస్. శ్రీనివాసరావు, డా? జె. రవీంద్రబాబు, డిప్లోమా ఇన్ ఛార్జి యమ్.డి. జహీరుద్దీన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది

ముఖ్యమంత్రి పినరయి విజయన్

టీ మీడియా, అక్టోబర్ 30,తిరువనంతపురం :

కాసర్‌గోడ్ జిల్లాలో బాణాసంచా పేలుడు ఘటన బాధితుల వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేరళలోని కాసరగోడ్‌లోని వీరర్కవు ఆలయంలో వార్షిక కాళియాట్లం ఉత్సవాలు నిర్వహిస్తుండగా.. ఆలయ సమీపంలో నిల్వ ఉన్న బాణా సంచా పేలింది. ఈ ఘటనలో 150 మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే. వారి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించనుందని కేబినెట్ ఓ ప్రకటనలో తెలిపింది.ఈ ఘటనకు సంబంధించి మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు నీలేశ్వర్ పోలీస్ పేర్కొన్నారు. మొత్తం అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య 4కి చేరిందని అన్నారు.ఈ కేసును సుమోటోగా తీసుకున్నట్లు మానవ హక్కుల కమిషన్ ప్రకటించింది. ఈ ఘటనపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలను ఆదేశించింది.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

-లబ్ధిదారులకు అందజేసిన క్యాంప్ ఆఫీస్ ఇంఛార్జ్

టీ మీడియా, అక్టోబర్ 30,పాలేరు

:రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలంలో జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణి చేశారు. బుధవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మల్లం వీరభద్రంకు రూ.14వేలు, కత్తి వీరభద్రం కు రూ.35వేలు చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్సు మేరకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. జరిగింది.ఆ చెక్కులను కూసుమంచిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొంత ఆసరాగా ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ పండ్ నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, సీనియర్ నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, పెంద్ర అంజయ్య, కేశవరెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, కొరివి వెంకటరత్నం, కొండ శ్రీనివాస్ రావు, మునుగంటి రాములు, శేఖర్ రెడ్డి, పల్లెబోయిన శ్రీను, కార్యకర్తలు హాజరైయ్యారు.

బాణసంచా తయారీ కేంద్రంపై పిడుగు ... ఇద్దరి మృతి

టీ మీడియా అక్టోబర్ 30,తూర్పుగోదావరి:

జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం సూర్యరావుపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది. కొబ్బరి చెట్టుపై పిడుగు పడి బాణాసంచా తయారు చేస్తున్న ప్రదేశంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో బాణసంచా తయారీ కేంద్రంలో పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మరో పదిమందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేశారు.

టిటిడి ఛైర్మన్‌గా బిఆర్ నాయడు

టీ మీడియా అక్టోబర్ 30,తిరుమల :

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోరు ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే టీటీడీ పాలక మండలిని కూడా ఏర్పాటు చేసింది. ఇందులో 24 మండి సభ్యులు ఉన్నారు. ఈ మేరకు టీటీడీ అధికారక ప్రకటన విడుదల చేసింది .బోర్డు సభ్యుల వివరాలు ఇవే..సాంబశివరావు (జాస్తి శివ)శ్రీసదాశివరావు నన్నపనేనిఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే)జ్యోతుల నెహ్రూ (జగ్గంపేటఎమ్మెల్యే)ప్రశాంతిరెడ్డి (కొవ్వూరు ఎమ్మెల్యే)పనబాక లక్ష్మి (మాజీ కేంద్ర మంత్రి)మల్లెల రాజశేఖర్ గౌడ్జంగాకష్ణమూర్తిబురగపు ఆనంద సాయి సుచిత్ర ఎల్లానరేశ్ కుమార్డా.అదిత్ దేశాయ్త్రా సౌరబ్‌హెచ్‌బో రాకష్ణమూర్తి,కోటేశ్వరరావు, దర్శన్. ఆర్.ఎన్, జస్టిస్‌హెచ్‌ఎల్‌దత్, శాంతారామ్,పి.రామ్మూర్తి, జానకీ దేవి తమ్మిశెట్టి బూంగునూరు మహేందర్ రెడ్డి,అనుగోలు రంగశ్రీ, పాల్గొన్నారు.

మహిళలకు చంద్రన్న దీపావళి కానుక

సంస్థలకు చెక్కు అందజేసింది. ?2,684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ.. మొదటి విడత సిలిండర్లకు ఖర్చు అయ్యే ?894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. ఏడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది.

గ్యాస్ బుకింగ్స్? ప్రారంభం..

29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్నిలబ్ధిదారులకు ప్రభుత్వం కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది. కేంద్రం ఇచ్చే రూ.25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ.2,684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యానవనశాఖలో రూ.కోట్లు స్కామ్

మొదటిపేజీ తరువాయి

బడ్డీ కొట్టులకే గ్రామపంచాయతీల నుండి అనుమతులు తప్పనిసరిగా వ్యాపారం కోసం తీసుకోవాలి. కానీ ఇక్కడ కోట్లాది రూపాయల వ్యాపారం బహిరంగంగా జాతీయ రహదారుల మీద నిర్వహిస్తున్న సరే స్థానిక పంచాయతీ నుండి గాని స్థానిక అధికారుల నుండి గాని జిల్లా ఉద్యానవన శాఖ అధికారుల నుండి గాని ఎటువంటి నామమాత్రపు అనుమతులు కూడా లేకుండా దశాబ్దల తరబడి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు అంటే ఈ దోపిడీని అర్థం చేసుకోవచ్చు.

ఈ విషయమై ఉద్యానవన శాఖ అధికారి సందీప్ మాట్లాడుతూ ఏజెన్సీలో నర్సరీలకు తాము రాష్ట్రలు దాటుతున్న వ్యాపారం

ఖమ్మం సూర్యపేట హైవే ప్రక్కన ఉన్న లైసెన్సు లేని భారీ నర్సరీ

వీరి వ్యాపారం రాష్ట్రాలు దాటుతున్న సరే.. పన్నులు నిల్.. ఈ ఆశ్రమ నర్సరీల తతంగం విషయంలో మరొక కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. నర్సరీలు నిర్వహణ ఆశాంతం ఆక్రమం కావడంతో అందులోనూ ఎటువంటి అధికారిక చర్యలు లేకపోవడంతో అక్రమార్కుల పరిస్థితి మూడు పూలు ఆరు కాయలు అన్న చందం తయారయింది. ఏడాదికి ఒక్కొక్క నర్సరీ నుండ రెండు మూడు కోట్ల రూపాయల లావాదేవీలు ప్రకారం చూసుకున్న సరే మండల వ్యాప్తంగా ఉన్న 15 15 నర్సరీల నుండి ప్రతి ఏటా సుమారుగా 100 కోట్లు, రూపాయల టర్నోవర్ ఇక్కడ తప్పకుండా జరుగుతుంది... కానీ ఇక్కడున్న గొప్పదనం ఏంటంటే ఏ ఒక్కరికి కూడా పైసా కూడా ట్యాక్స్ చెల్లించే పరిస్థితి ఉండదు. ఎందుకంటే అడిగే వారు లేరు ఎవరైనా వచ్చినా అనధికారికంగా అది కూడా రూపాయి, అర్థ తీసుకుని వెళ్లే వారే గాని అధికారికంగా వెల్లించే పరిస్థితి లేదు.

లెక్కలు ఉండవు

వాస్తవానికి నర్సరీల నిర్వహణ జీఎస్టీ. పరిధిలోకి వస్తుంది. సెక్షన్ 80 సి,80డీ నిబంధనల ప్రకారం 20 లక్షల రూపాయల పైచిలుకు లావాదేవీలు ఉన్న ప్రతి ఒక్కరూ జీఎస్టీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాల్సి ఉంటుంది. కానీ అక్రమార్కులు ఇవేమీ తమకు పట్టం అన్నట్లుగా అక్రమవుతుందా యదేచ్చగా నిర్వహిస్తున్నారు దీని వలన ప్ర భుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయానికి బహిరంగంగా గండి పడుతుంది. (నర్సరి చట్టం 2017, సబ్సిడీ ల కుంభ కోణాలు మరో కదనం లొ)

ఎస్పీ గిరిధర్ దీపావళి శభాకాంక్షలు

టీ మీడియా, అక్టోబరు 30, వనపర్తి బ్యూరో :

దీపావళి అమావాస్య పండగ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు.దీపావళి సందర్భంగా పిల్లలు, పెద్దలు తేడా లేకుండా టపాసులు కాల్చే సమయంలో మహిళలు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని, పిల్లలపై నిఘా ఉంచాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో దీపావళి వేడుకలు

టీ మీడియా, అక్టోబర్ 30, మహానంది:

మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లెలోని అంగన్వాడి కేంద్రంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అంగన్వాడీ కేంద్రంలోని టీచర్ జ్యోతి ఉషారాణి ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి, కాకర పూలు కాలుస్తూ, పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ.. దీపావళి పండుగను ప్రతి ఒక్కరు సంతోషాల మధ్య నిర్వహించుకోవాలని తెలిపారు. చిన్నారులు ఉత్సాహంగా ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మామ ,అత్తలపై ,అల్లుడు కత్తితో దాడి,

టీ మీడియా అక్టోబర్ 30 పెద్ద దోర్నాల

:పెద్ద దోర్నాల మండల పరిధిలోని చింతల గిరిజన గ్రామంలో కుడుముల హనుమయ్య అనే అతను తన భార్యను కాపురానికి పంపలేదని నెపంతో మామ భూమని నాగన్న పై అత్త వెంకటమ్మ పై అల్లుడు కత్తితో దాడి చేయటంతో తీవ్ర గాయాలయ్యాయి, గాయపడిన ఇరువురికి పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు,ప్రభుత్వ వైద్యులు అరుణ్ వైద్యం అందించారు, మెరుగైన వైద్యం కోసం భూమని వెంకటమ్మను మార్కాపురంప్రభుత్వ వైద్యశాలకు తరలించారు, సమాచారం అందుకున్నపెద్ద దోర్నాల ఎస్ఐ వి మహేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు,

పొలం పిలుస్తోంది

టీ మీడియా ,అక్టోబర్ 30, పెద్ద దోర్నాల

:పెద్ద దోర్నాల మండలం లోని చింతల, బోడేనాయక్ తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, కౌలు రైతు కార్డ్స్, పి . ఎం. కె. ఐ. ఎస్. ఏ. ఎస్.పాముకిసాన్ , ఏపీ .ఎం ఐ పి. పథకాల గురించి రైతులకు తెలియజేసారు. అలాగే మిరప, ప్రత్తి పంటలను సందర్శించి సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వి ఏ. ఏ .పరిపూర్ణ, ఏపీ .సీ. ఎన్ ఎఫ్. సిబ్బంది రాజయ్య. హనుమంతు, కాశయ్య, హనీమి బాయి, రైతులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుపై ఎస్సై,దాడి

టీ మీడియా, అక్టోబర్ 30 ,పెద్ద దోర్నాల

:పెద్దదోర్నాల జాతీయ రహదారి పక్కన కూల్ డ్రింక్ షాప్ లో అక్రమంగా మద్యం అవుతున్న సమాచారం మేరకు.బెల్ట్ షాపుపై పోలీసులు దాడి చేసి 11. 180 మల్ .బాటిళ్ల మద్యాన్ని పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై . వి .మహేష్.తెలిపారు.ఎస్ఐ . వి మహేష్ మాట్లాడుతూ.గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులలో అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై. వి మహేష్. హెచ్చరించారు.

జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన భాజపా నాయకులు

టీ మీడియా ,అక్టోబర్ 30, పెద్ద దోర్నాల:

పెద్ద దోర్నాల మండల బిజెపి మండల కన్వీనర్. సురవరం గడ్డి వీరారెడ్డి. .ఈరోజు ఒంగోలు లో స్పష్ గెస్ట్ హౌస్ లో ప్రకాశం జిల్లా సమన్వయ కమిటీసభకి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి గా తొలిసారి ఒంగోలు కి వచ్చిన ఆనం నారాయణరెడ్డి నీ యర్రగొండపాలెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు .మరియు దోర్నాల బీజేపీ మండల అధ్యక్షులు గండి వీరా రెడ్డి కలవటం జరిగింది, ఈ సందర్భంగా యర్రగొండపాలెం బీజేపీ ఇంచార్జ్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రజలకు చేరాలని వారు కోరారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

మిల్లర్లు త్వరగా బ్యాంక్ గ్యారంటి ఎగ్రిమెంట్ ఇవ్వాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు..

టీ మీడియా అక్టోబర్ 30, సూర్యాపేట

:జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమానులు త్వరగా ప్రభుత్వంతో బ్యాంక్ గ్యారంటి అగ్రిమెంటు చేసుకొవాలని అధనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.రాంబాబు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లాలోని రైస్ మిలర్ల యాజమానులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్టాడుతూ.. నూతనంగా విడుదల చేసిన జి.ఓ.నెం.21.27 ప్రకారం ఏలాంటి డిపాల్ట్ లేని రైస్ మిల్లర్లు 10% బ్యాంక్ గ్యారంటీ లేదా 25% సెక్యూరీటి డిపాజిట్ చేయాలని సంబంధిత సివిల్ సప్లయ్ మేనేజర్ దగ్గర అగ్రిమెంట్ సంబంధించి పేపర్లు వున్నవని. వాటిని పూర్తి చేసి ఇవ్వాలని ఇంకా రైస్ మిల్లర్లకు ఎటువంటి బ్యాంక్ కు సంబందించిన సమస్యలు, సందేహాలు ఉంటే లీడ్ బ్యాంక్ మేనేజర్ ను సంప్రదించాలి అని మరియు సంబంధిత రైస్ మిల్లుల యాజమానులు ప్రస్తుతం వరి కొతలు చురుకుగా సాగుతున్నందు వలన ప్రతి రోజు మిల్లులకు వచ్చే వరి దాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లర్లు దిగుమతి చేసుకొని నిల్వ చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి డి. రాజేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, ఎస్బిఐ రిజనల్ మేనేజర్, జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమానులు పాల్గొన్నారు.

విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదు

-మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి.

టీ మీడియా, అక్టోబర్ 30, మహానంది

:రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలంలోని మహానంది చెంచులక్ష్మి గూడెం,మసీదుపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వరి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరి పంటలో సింథటిక్ పైరిత్రాయిడ్ మందులను పిచికారి చేస్తే, సుడిదోమ ఉధృతి ఎక్కువ అవుతుందన్నారు.నత్రజని ఎరువులు వాడటం వలన కూడా సుడిదోమ తీవ్రత పెరుగుతుందని తెలిపారు,పాము పొడ తెగులు ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణకు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు హెక్సాకోనజోల్ లేదా రెండు మిల్లీలీటర్లు వాలిడా మైసిన్ లేదా ఒక మిల్లి లీటర్ ప్రోపికోనజోల్ లేదా ఒక మిల్లి లీటర్ అజాక్సిస్ట్రోబిన్ తెగులు మందును పిచికారి చేయాలని రైతులకు తెలిపారు.వరి పంటలో ఆకు ముడత ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు ఇండక్సా కార్బ్ మందును ఒక మిల్లి లీటరు ఒక లీటర్ నీటికి లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా క్లోరాంత్రినిలిప్రోలు 0.3 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి లేదా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు ఎకరాకు 8 కిలోలు చేసుకోవాలన్నారు. అగ్గి తెగులు నివారణకు గట్ల మీద కలుపును పూర్తిగా తీసివేయాలని, ముందు జాగ్రత్తగా సుడోమోనాస్ ఫ్లోరోసెన్స్ అనే జీవ శిలీంధ్ర నాశినిని పిచికారి చేసుకోవాలి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీనివాసరెడ్డి, వీఆర్వో నరసింహులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వసుంధర, విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, అక్టోబరు 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో వల్లబ్ నగర్ 23 వ వార్డుకు చెందిన ఏర్వ సాయిలమ్మ మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పాల్గొన్న నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ , టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, రఘు యాదవ్ అందరూ కలిసి మరణించిన ఏర్వ సాయిలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి

టీ మీడియా, అక్టోబరు 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి మండలం, సవాయి గూడెం గ్రామానికి చెందిన నక్క రామకృష్ణ మల్టిస్పెసాలిటీ హాస్పిటల్ నందు వైరల్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న అతడ్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా చిన్నగుంటపల్లి గ్రామములో ఏరుకలి.తిరుపతయ్య కుమారుడు ఆగు.అజయ్ కుమార్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పార్థివ దేహాన్నికి నివాళులు అర్పించారు.అనంతరం వనపర్తి మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన కొండ నారాయణ రెడ్డి సతీమణి అయినటుంటి కొండ రోహిణి దేవి హైదరాబాద్ లో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వారి గ్రామానికి వెళ్లి నివాళులు అర్పించడం జరిగింది.రాంపురం గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ యాదవ్ బాబాయ్ ఆడెం శాంతన్న మరణించడం జరిగింది.గ్రామానికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.నిరంజన్ రెడ్డి వెంట పెండెం కురుమూర్తి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, వనం.రాములు,పెద్దింటి.వెంకటేష్, రవిప్రకాష్ రెడ్డి, ఎద్దుల సాయి, చిట్యాల రాము, ఆగారం వెంకటేశ్వర రెడ్డి, అంజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్ట్రీట్ ఫైట్

-నడి రోడ్డుపై స్టూడెంట్ ఘర్షణ

టీ మీడియా అక్టోబర్ 30,మార్కాపురం:

చిన్న మాట.. ఓ చిన్నమాట.. మూడు ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థుల మధ్య చిచ్చుపెట్టింది. ఓ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు, మరో రెండు ఇంజనీరింగ్ కాలేజికి చెందిన జూనియర్లను అవమానించారట. అంతే అంతా కలిసి కలబడిపోయారు. ఒకరినొకరు దుమ్ముదుమ్ముగా కొట్టుకున్నారు. ఒకే పట్టణంలోని మూడు ఇంజనీరింగ్ కాలేజిలో చదువుతున్న విద్యార్థులు నడిరోడ్డుపై ఘర్షణకు ది